# ఆకర్షణ

## ఎమ్మెస్సార్

...కిటికీలోంచి బయటికి చూస్తున్నాడు కిశోర్...

పన్నజాజి పందిరికింద...

మొహంపైబడ్డ వెంట్రుకల్ని సుతారంగా వెనక్కి తోస్తూ... ఆంధ్రభూమి చదువుతూ...

ముగ్ధమనోహరంగా కన్పించింది నందిని...

చూపు మరల్చుకోలేకపోయాడు.

'పసిమిరంగు ఛాయతో నునుపైన బుగ్గలు...

రెపరెపలాడ్తోన్న విశాలమైన కళ్ళు...

కోటేరు ముక్కు...

కసుక్కున కొరికేయాలన్పిస్తూన్న గులాబీరంగు చిన్ని పెదాలూ...

ఆమె మొహం నల్లటి మబ్బుల్లాంటి కురులమధ్య చంద్రబింబంలా వుంది...'

'ముక్కలాంటి అమ్మాయిలా వుంది' అతను అనుకున్నాడు...

కిశోర్ ఆ ఇంట్లోకి అద్దెకి వచ్చి రెండురోజులే అవుతోంది. సొంతవూరు చాలా దూరం... ఈ ఊర్లోనే ఉద్యోగం..

ఇంకా ఒంటరివాడే... ఇంటి ఓనరు కూతురు కావచ్చు అనుకున్నాడు... 'భూమి' చదవడం అయిపోయింది కాబోలు.

లేచి ఇంట్లోకెళుతోంది.

'కొంగుచాటున దాక్కున్న వక్షోజాలు తమ సౌష్ఠవాన్ని దాచుకోలేకపోతున్నాయి'

'నల్ల' జాకెట్‌లోంచి 'బ్రా' తాలూకు తెల్లటి స్ట్రాప్ కోర్కె పుట్టిస్తూంది...

'సన్నటి తొడిమలా వుంది నడుము'.

'నడుము కిందదాకా ఉన్న పాములా మెలికలు తిరిగిన జడ ఇటూ అటూ కొట్టుకుంటూంది మద్దెల వాయిస్తున్నట్టుగా...'

ఇదంతా చాటుగా చూస్తున్న కిశోర్‌కి మనసు పరవశించి పోతుండగా అప్పుడనుకున్నాడు.

'ఆమెతో పరిచయం సంపాదించి స్నేహం చెయ్యాలని...'

* * *

... బాత్‌రూంలోంచి బయటికి వస్తున్నాడు కిశోర్.

అప్పుడే పెరట్లోకి రాబోయిన నందిని అతన్ని చూసి ఆగింది 'బ్రేకేసిన బైక్‌లా'...

ఆమెని అతను చూడలేదు...

చూడగానే మళ్ళీ ఇంకోసారి చూడాలనిపించేటంతటి అందమే కిశోర్‌ది.

అప్పుడే తలంటుకున్నాడేమో...

తలనిండా విశాలమైన ఛాతీనిండా చిన్న చిన్న నీటిముక్కలు ముత్యాల తలంబ్రాల్లా మెరుస్తున్నాయి... ఎరుపు బుగ్గలపై గడ్డం తీసేయడంవలన పచ్చగా కన్పిస్తున్నాయి...'

'చక్కనైన అబ్బాయిలా ఉన్నాడు' అద్దెకొచ్చింది ఇతనా అనుకుంది....

అతడి 'నొక్కుల జుట్టు... చక్కటి మీసకట్టు...

బలమైన శరీర సౌష్ఠవం' ఆమెని ఒక్క క్షణం మైమరపించేలా చేసాయ్ ...

ఆ క్షణాన ఆమెకన్పించింది 'అతనితో మాట్లాడాలని'

...నవల చదువుతున్నాడు కిశోర్ పన్నజాజి పందిరికింద కూచొని అలవాటుగా పందిరికిందికి రాబోయిన నందిని అతన్ని చూసి ఆగింది.

అతడూ చూశాడు ఆమెని.

ఇద్దరి చూపులు బాణాలు గుచ్చుకున్నాయ్ ఒకరినొకరికి.

లేవబోయాడు వెళ్దామన్నట్టుగా. కానీ లేవలేదు.

'ఫర్లేదు కూచోండి' అని వెనక్కి తిరగబోయింది. కానీ తిరగలేదు.

'వద్దండి నే వెళ్తాను...' చెప్పి లేశాడు.

'నేవచ్చి మిమ్మల్ని పంపించినట్లవుతుంది' అందామె కిందికి చూస్తూ.

'పోనీ ఓ పనిచేద్దాం ఇద్దరం కూచుందాం చెప్పాడు అభ్యర్థనగా...'

'సరే' అన్నట్టుగా తలూపింది నందిని మెల్లగా...

ఎగిరి గంతేయలేదు కాని.... అంతకంటే ఎక్కువగానే సంతోషించాడు. ఆమె హృదయంకూడా గాలిలో తేలిపోతున్నట్టుంది. హైడ్రోజన్ నింపిన బెలూన్‌లా...

కానీ... "తను ఎప్పుడూ ఆ పందిరికిందే కూచుంటానని తెలిసే అతడు వచ్చి అక్కడ కూచున్నాడని ఆమెకీ...'

'అతన్ని దూరంనుంచి చూసి కూడా అలాగే దగ్గరిదాకా వచ్చిందని' అతనికీ... తెలీదు...

తెలియాల్సిన అవసరంకూడా లేదసలు.

రోజూ చూపులతోనే పలకరించుకునేవారు..

చూపులతోనే మాట్లాడుకునేవారు...

ఆ చూపులు పరిచయంగా...

పరిచయం స్నేహంగా...

స్నేహం దినదినాభివృద్ధి చెంది ప్రేమగా మారడం మార్పు చెందడం ఆనవాయితీకదా!...

ఇక్కడ కూడా ఆ ఆనవాయితీ నిజమయింది.

ప్రేమపక్షులకి ప్రేమతప్ప ఏదీ కనిపించదు...

రోజురోజుకీ వారి ప్రేమ చిక్కబడుతోంది...

'పెళ్ళంటూ చేసుకుంటే నందినినే చేసుకోవాలని' కిశోర్.

'కిశోర్‌నే చేసుకోవాలని' నందిని అనుకునేవారు మనసుల్లో.

చూసుకున్న ప్రతిక్షణమూ...

కలుసుకున్న ప్రతి నిమిషమూ...

"ఈ సంవత్సరం నీ చదువు కాగానే పెళ్ళికి ముహూర్తాలు పెట్టించడమే..." చెప్తున్నాడు కిశోర్....

పందిరికింద నందిని ఒడిలో తల పెట్టుకుని పడుకున్నాడు కిశోర్..

రామాలయంలో హరికథా కాలక్షేపం వుందని నందిని వాళ్ళ అమ్మా, నాన్నా తొమ్మిదికల్లా వెళ్ళారు.

ఇంట్లోనే అంతా ఒంటరితనం దొరకడంతో దగ్గర చేరారిద్దరూ...

'ఆ ఒంటరితనం మధువుకన్నా మత్తునిస్తోంది...'

'ఆ దగ్గరి తనం ఇద్దరికీ ఎంతో హాయినిస్తోంది...'

మనసు ఉప్పొంగుతోంది.

వయసు రగులుతోంది.

అతడు ఆమెని అక్కున చేర్చుకున్నాడు...

ఆమె అతని ఎదపై గువ్వపిట్టలా ఒదిగింది.

ఆమె నుదుటి మీద బొట్టు పెట్టాడు.

కళ్ళకి కాటుక దిద్దాడు...

పెదాలకి లిప్‌స్టిక్ రాశాడు...

తన పెదాలతో...

ఇద్దరి మనసులూ వశం తప్పుతున్నాయ్...

శరీరాలు వశం తప్పాయ్...

ఆమె జాకెట్ మెల్లగా జారిపోయింది...

నగ్నంగా ఉన్న గుండ్రటి అందాలను చూడగానే రెండు నిండు చందమామలను ఒక్కసారిగా...

... పక్కపక్కగా చూసినట్టనిపించిందతనికి... ఆ చందమామలమధ్య మొహం దాచుకున్నాడు.


ఆమె దేనికీ అడ్డుచెప్పలేదు...

ఇద్దరి ఉడుపులూ జారిపోయాయ్...

రాలుతున్న జాజుల్లా.

రాలిన జాజులే వారికి పాన్పు వేశాయ్.

**... అతడు ఆమెని అక్కున చేర్చుకున్నాడు. ఆమె అతని ఎదపై గువ్వపిట్టలా ఒదిగింది. ఆమె నుదుటిమీద బొట్టు పెట్టాడు. కళ్ళకి కాటుక దిద్దాడు. పెదాలకి లిప్‌స్టిక్ రాశాడు. ఇద్దరి మనసులూ వశం తప్పుతున్నాయ్ ...**



వెన్నెల్లో ఆమె దేహాన్ని చూసి అతడు రెచ్చిపోయాడు...

ఆమె పరవశంలో కళ్ళు మూసుకుంది.

'హిమాలయాలను అధిరోహించాడు...

కాశ్మీరు లోయలోకి జారాడు...'

తను పుట్టిందే అతనికోసమన్నట్టు అణువణువూ అర్పిస్తోంది...

'సన్నజాజులు ఆనందంతో పుష్పాభిషేకం చేశాయ్...''

'వారి సంగమాన్ని చూస్తున్న చంద్రుడు మబ్బుచాటుకెళ్ళాడు ముక్కలోడుకోసం...'

ఇద్దరొక్కటయ్యారు.

* * *

''ఊరెళ్తున్నా నందినీ'' చెప్పాడు కిశోర్.

''మళ్ళీ ఎప్పుడొస్తావ్'' అడిగింది నందిని...

''ఓ వారం రోజుల్లో'' చెప్పాడు.

''వారం రోజులు నిన్ను చూడకుండా ఉండలేను కిశోర్'' చెప్పింది.

''నేనుమాత్రం ఉండగలనా చెప్పు. వెళ్ళగానే మన విషయం మా ఇంట్లో చెప్పి ఒప్పించి మరీ వస్తాను..''

''... ... ...''

''వచ్చేటప్పుడు అమ్మా నాన్నలని వెంటబెట్టుకొచ్చేస్తా పెళ్ళిచూపులకన్నమాట''

''ఆలోగా నువ్వూ మీ ఇంట్లో చెప్పేయ్ కాదు కాదు ఒప్పించేసేయ్'' చెప్తున్నాడు కిశోర్...

''అలాగే'' చెప్పింది నందిని మౌనంగా...

''ఛి... ఛీ... నువ్విలా మౌనంగా ఉంటేనే వెళ్ళనే వెళ్ళను...

చిరునవ్వుతో పంపించాలి అంటూ గిలిగింతలు పెట్టాడు.

నవ్విందామె... మల్లె విరిసినట్టుగా...

కోయిల కూసినట్టుగా....

* * *

పదిహేను రోజుల తర్వాత వచ్చాడు కిశోర్...

ఒకరినొకరు చూసుకోగానే ఇద్దరి మనసులూ తీయటి బాధని అనుభవించాయ్...

కానీ.. ముఖంలో చిరునవ్వూ... చూపులో ఆప్యాయత లేవు...

ఆ సాయంత్రం ఒంటరిగా పందిరికింద చదువుకుంటోన్న నందిని దగ్గరికొచ్చాడు కిశోర్...

కొద్దిసేపు మౌనం రాజ్యమేలింది...

''నందినీ'' నిశ్శబ్దాన్ని చీలుస్తూ పిలిచాడు కిశోర్...

''ఊ'' అంది సమాధానంగా...

''నీకెలా చెప్పాలో తెలీడంలేదు'' మెల్లిగా గొణిగాడు...

''ఏమిటది?'' అడిగింది.

''నేను చెప్పలేను నువ్వే చూడు'' అంటూ తన పుస్తకంలోని ఓ కవర్ తీసి ఇచ్చాడు...

ఏమిటో అనుకుంటూ కవర్‌లో ఉన్న కార్డ్ బయటికి తీసింది.

''కిశోర్ వెడ్స్ లత'' చూసింది.

అగ్నిపర్వతాలు పేలలేదు... సముద్రాలు పొంగలేదు.

ఏమీ అన్లేదు నందిని...

మౌనంగా నీరు నిండుతోన్న కళ్ళతో తలెత్తి చూసింది...

'సారీ నందినీ బామ్మ చివరికోరిక ప్రకారం మేనత్తకూతుర్ని చేసుకోక తప్పడంలేదు...''

తలదించుకుంటూ అన్నాడు...

అతనికీ బాధగానే వుంది..

''నిన్ను మోసం చేయాలన్న ఉద్దేశం నాకెప్పుడూ లేదు... నన్ను క్షమించు. ఇంకెప్పుడు నీకు కనిపించను... రేపే ఖాళీచేస్తున్నాను'' చెప్పాడు.

మౌనంగానే వింది కానీ... ఏమీ జవాబివ్వలేదు.

కొద్ది నిమిషాలు బరువుగా దొర్లిపోయాయ్...

వెళుతున్నా నందినీ నన్ను క్షమించు'' అంటూ లేచిపోయాడు.

వెళుతున్న అతనినుంచి దృష్టి మరల్చి తన పుస్తకం తెరిచింది. అందులో ఇంకో కవరుంది...

తీసి చూసుకుంది బాధగా.

''నందిని వెడ్స్ శేఖర్''

వా—రం రోజులుగా ఈ విషయం కిశోర్‌తో ఎలా చెప్పాలో అని మదనపడ్తున్న నందిని హృదయం తేలికపడింది.

తను చెప్పాలనుకుంది అతడే చెప్పాడు...

ఇంట్లోకి వెళ్ళిపోయింది...

వెళ్తూన్న ఇద్దరిదీ ఇన్నిరోజులనుండీ వాళ్ళమధ్య ఉన్నది ప్రేమకాదా! కేవలం ఆకర్షణ మాత్రమేనా?'' అని అనుకుని సన్నజాజిచెట్టు నవ్వుకుంది... విరగబడి...

మొగ్గలన్నీ పూవులయ్యేట్టుగా.